
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.5 : కనిష్ఠం 24.8
నిర్మల్ జిల్లా వార్తలు
8
గురువారం 8 ఆగస్టు 2024





రాంపూర్‌లో మురికి కాలువను పరిశీలిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్



ఇక 'ఎమ్మెల్సీ'పై.. గురి!

- జిల్లాలో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం
- ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్న అన్ని ప్రధాన పార్టీలు
- అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ఠాత్మకం
- గట్టి పోటీ ఇవ్వనున్న బీజేపీ!!
- బీఆర్ఎస్ పోటీపైనే సందిగ్ధం
- మరోసారి పోటీకి సిద్ధమవుతున్న మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ, ఇతర నాయకులు

నిర్మల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఇటీవలే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల పర్వం ముగిసిన నేపథ్యంలో.. జిల్లాలో పట్టభద్రులు అలాగే టీచర్స్ ఎమ్మెల్సీల ఎన్నికల వ్యవహారం తెరపైకి వస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ రెండు ఎమ్మెల్సీల ఎన్నికలకు సంబంధించి కార్యాచరణ మొదలు పెట్టడంతో ఇక ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు ఆ దిశగా సన్నద్ధమవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పరిధిలో ఈ ఎన్నికలు పట్టభద్రులకు వేరుగా, టీచర్లకు వేరుగా జరగనున్నాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈసారి ఆసక్తికరంగా మారనున్నాయి. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల నియోజకవర్గాల నుంచి ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జీవన్ రెడ్డి కొనసాగుతుండగా, టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూకు చెందిన రఘోత్తమ్‌రెడ్డిలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వీరి పదవీ కాలం ముగియబోతున్న నేపథ్యంలో ఈ రెండు ఎమ్మెల్సీ పదవులకు కొద్దిరోజుల్లోనే ఎన్నికలు జరగనున్నాయి. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున.. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోబోతోంది. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన జీవన్‌రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నప్పటికీ.. ఈసారి ఆయన పోటీ చేసేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. దీని కారణంగా కాంగ్రెస్ పార్టీ మరో బలమైన అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికై ఆ పార్టీ అధినేత కేసీఆర్ కారణంగా ఏడాదిలోనే పదవికి రాజీనామా చేసిన ఆర్.సత్యనారాయణ మరోసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. ఆయన గతంలో ఎమ్మెల్సీగానే కాకుండా టీఎస్‌పీఎస్సీ మెంబర్‌గా కూడా కొనసాగారు. అయితే మారిన రాజకీయ కారణాల వల్ల ఆయన మొన్నటి ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో ఆయన చేరారు. బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయన.. ఇప్పటికే తన అభ్యర్థిత్వం విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిసి వివరించినట్లు సమాచారం. దీంతో పాటు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొన్నటి వరకు సీపీఎస్ ఉద్యమానికి నాయకత్వం వహించిన కృష్ణారావు.. ఈసారి టీచర్ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేసేందుకు సిద్ధమవుతురు. ఆయన రాష్ట్రవ్యాప్తంగా టీచర్ల సమస్యలపైనే కాకుండా.. ముఖ్యంగా సీపీఎస్ రద్దు కోసం నిర్వహించిన పోరాటంలో కీలకపాత్ర పోషించారు. దీని కారణంగా ఆయన రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈసారి ఎలాగైనా టీచర్ ఎమ్మెల్సీగా బరిలో నిలిచేందుకు కృష్ణారావు ఇప్పటి నుంచే తనవంతు ప్రయత్నాలను మొదలుపెట్టారంటున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ కూడా బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలని భావిస్తుండగా.. బీఆర్ఎస్ పార్టీ వ్యూహం మాత్రం ఇప్పటి వరకు బయటపడడం లేదంటున్నారు.


కృష్ణారావు


ఆర్.సత్యనారాయణ

కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకం

కాగా, ఇటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ.. అటు టీచర్స్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ఠాత్మకం కానున్నాయంటున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించనుండగా.. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై మాత్రం ఆపార్టీ పరోక్షంగా మద్దతునివ్వాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం అధికార పార్టీకి సన్నిహితంగా ఉన్న పీఆర్‌టీయూ టీఎస్, రాష్ట్ర పీసీసీ బాధ్యులు హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలోని పీఆర్‌టీయూ తెలంగాణ అలాగే ఎస్టీయు, యుటీఎఫ్‌తో పాటు మరికొన్ని టీచర్స్ సంఘాలు తమ మద్దతుదారులను బరిలోకి దింపనున్నాయి. కాగా, పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థికి గాని హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలోని పీఆర్‌టీయూ తెలంగాణ అభ్యర్థికి గాని కాంగ్రెస్ పార్టీ మద్దతునిచ్చే అవకాశాలుంటాయంటున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికపైనే సీరియస్‌గా దృష్టి సారించనుంది. ఇతర ప్రధాన రాజకీయ పార్టీలు కూడా తమ అభ్యర్థులను ఈ బరిలో దించబోతున్నందున కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనుందని అంటున్నారు. ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్సీ పదవీ కావడంతో ఆ పార్టీ గెలుపు కోసం పకడ్బందీ వ్యూహాన్ని అమలు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇందులో భాగంగానే బీసీ సామాజికవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్య నారాయణ అభ్యర్థిత్వం విషయంలో కూడా సమాలోచనలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. ఆర్.సత్యనారాయణ సీనియర్ జర్నలిస్టుగా గుర్తింపు పొందడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. లెఫ్ట్ భావాలున్న సత్యనారాయణ అనేక సామాజిక ఉద్యమాల్లో కూడా పాల్గొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ నియోజకవర్గాల్లోని జిల్లాలకు చెందిన ఇటు అన్ని రాజకీయ పార్టీల నేతలతోనూ వివిధ వామపక్ష పార్టీలతోనూ అలాగే ప్రజాసంఘాలు, యువజన విద్యార్థి సంఘాలతో కూడా ఆయనకు సత్సంబంధాలున్నట్లు చెబుతున్నారు. ఇలాంటి అన్ని కారణాల వల్లే ఆర్.సత్యనారాయణ పేరును గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం కోసం కాంగ్రెస్ పార్టీ సీరియస్‌గా పరిశీలించే అవకాశాలున్నాయి. అధికారంలో ఉన్న కారణంగా ఎలాగైనా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవిని చేజిక్కించుకొని తన ఆధిపత్యాన్ని నిలుపుకోవాలన్నదే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంటోందని అంటున్నారు.

గట్టి పోటీకి బీజేపీ సిద్ధం

ఈసారి యూత్‌లో ఉన్న ఫాలోయింగ్‌ను అనుకూలంగా మలుచుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు ఎలాగైనా కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో బీజేపీ పకడ్బందీగా పావులు కదుపుతోందంటున్నారు. ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఆ పార్టీకి ఎంపీలు ప్రాతినిథ్యం వహిస్తుండడమే కాకుండా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బలమైన కేడర్‌ను కలిగి ఉంది. దీని కారణంగానే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవిని దక్కించుకోవాలని బీజేపీ భావిస్తోందంటున్నారు. అయితే చివరి వరకు అభ్యర్థిత్వం ప్రకటించే విషయంలో ఆ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించే అవకాశాలున్నాయంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవిని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని బీజేపీ యోచిస్తోందంటున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవిని గెలుచుకొని.. తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలన్నదే ఆ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందంటున్నారు. కాగా బీఆర్ఎస్ పార్టీ కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందంటున్నారు. మొన్నటి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తిన్న బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిని బరిలో దించి సత్తాను చాటుకోవాలని ఈసారి గట్టిగా ప్రయత్నించే అవకాశాలున్నాయి.

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నర్సాపూర్(జి), ఆగస్టు 7: మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాషఅభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలంతా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, ప్రతీఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ప్లాస్టిక్‌ను వినియోగించకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు. అనంతరం గ్రామ వీధులను పరిశీలించి ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, డీఈవో రవీందర్ రెడ్డి, డీపీవో అంజిప్రసాద్, డీఎంహెచ్‌వో రాజేందర్, ప్రజాప్రతినిదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

- స్వచ్ఛదనం-పచ్చదనాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

భైంసా రూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పల్లె ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత, వాటిని సంరక్షించాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం - పచ్చదనం, పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం వంటి విషయాలపై ప్రతి ఒక్కరూ విధిగా నిర్వహించాలన్నారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎంపీవో మోజాహుస్సేన్, ఏపీవో శివలింగయ్య, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలి : డీపీవో

దిలావర్‌పూర్, ఆగస్టు 7: గ్రామాల్లో దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని న్యూ లోలంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రోడ్లపై, ఇళ్ల పరిసరాల్లో చెత్తా చెదారం తొలగించాలన్నారు. మురికి నీటి కాలువల్లో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. పారిశుధ్య నిర్వహణను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. త్రాగునీటి సరఫరాలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పైప్‌లైన్లలో లీకేజీ ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీవో గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

ఆయకట్టు రైతులు సాగునీటిని వినియోగించుకోవాలి

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఏలేటి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 7 : ఎస్సారెస్పీ సరస్వతీ కాలువ ఆయకట్టు రైతులు సాగునీటిని వినియోగించుకోవాలని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా సోన్ మండలం గాంధీనగర్ గ్రామం వద్ద శ్రీరాంసాగర్ జలాశయం నుంచి సరస్వతీ కాలువ ద్వారా వానాకాలం పంటకు 500ల క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేశారు. మొదట గంగామాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాలు కురవడంతో ఎస్సారెస్పీ నిండుకుండను తలపిస్తుందన్నారు. రైతులు నీటికోసం ఎలాంటి ఆందోళన చెందకుండా వ్యవసాయ అధికారులు సూచించిన పంటలు సాగుచేస్తూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, మార గంగారెడ్డి, అశోక్, ముత్యం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య, రాజేశ్వర్, ఉదయ్, రమేష్, ఇరిగేషన్ అధికారులు, తదితరులున్నారు.

మామడ : రైతుల సమస్యలు పరిష్కరించాలని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సదర్మాట్ మినీబ్యారేజీతో కొంతమంది రైతులు భూములు కోల్పోయి ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం పొన్కల్‌లో నిర్మించిన సదర్మాట్ మినీ బ్యారేజీని సందర్శించారు. ముఖ్యమంత్రి బ్యారేజీ ప్రారంభోత్సవానికి వస్తున్న నేపథ్యంలో హెలిప్యాడ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగదేవత ఆలయం బ్యారేజీ నిర్మాణంతో ముంపునకు గురవుతున్నందున మంత్రి, అధికారులతో మాట్లాడి నూతన ఆలయ నిర్మాణం కోసం కృషి చేస్తా నన్నారు. సదర్మాట్ ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూడాలని, వారికి తగిన నష్టపరిహారం అందజేయాలని అధికారులను ఆదేశించారు.

నిర్మల్ కల్చరల్ : నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నిర్మల్ పట్టణం, మామడ, లక్ష్మణచాంద మండలాలకు చెందిన 279 మందికి సుమారు 70 లక్షల రూపాయల చెక్కులు అందజేశారు. నాయకులు సాధం అరవింద్, విలాస్, మేడిసెమ్మె రాజు, భూపతి రెడ్డి, పూదరి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ అభ్యర్థులను భర్తీ చేయాలి

గురుకుల బోర్డు చేపట్టిన నియామకాల్లో ఖాళీలను తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి అభ్యర్థులు బుధవారం వినతి పత్రం అందజేశారు.



సదర్మాట్ మినీ బ్యారేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

సైబర్ నేరాలకు పాల్పడిన ముగ్గురి అరెస్ట్

- నిందితులు రాజస్థాన్ వాసులు
- ఎస్పీ జానకి షర్మిల వెల్లడి



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్‌కల్చరల్, ఆగస్టు 7 : రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ముఠాజల్సాలకు అలవాటుపడి సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి డబ్బులు కాజేసిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన షైక్ నసీంఖాన్, తస్లీమ్ ఖాన్, సలీంఖాన్ (చోర్ బసియా కిషన్‌నగర్) రాజస్థాన్‌కు చెందిన వీరు అక్కడ మోసాలు చేసి, డబ్బులు వసూలు చేసి నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలోని బంధువు సలీం ఇంట్లో ఇటీవల మకాం వేశారన్నారు. సలీంను కూడా వీరి ముఠాలో చేర్చుకొని మోసాలకు పాల్పడ్డారన్నారు. జూలై 24న నేరస్తులు కుంటాలకు సాయంత్రం 7 గంటల ప్రాంతంలో వచ్చి అభిలాష ఏటీఎం సర్వీస్ సెంటర్ వద్దకు చేరుకొని షైక్ నసీం తనకు 50 వేలు డబ్బు అవసరం ఉందని, ఆ డబ్బు ఆన్‌లైన్ ద్వారా పంపిస్తాను అని చెప్పగా నిర్వాహకుడు తన వద్ద అంత డబ్బు లేదని చెప్పి కొద్దిసేపు వేచి ఉండాలన్నారు. కొద్ది సేపటికి జుట్టు గంగాధర్ అనే స్థానిక బట్టల వ్యాపారి అక్కడికి చేరుకొని డబ్బులు వ్యాపారాని కోసం తన ఖాతాలో పంపేందుకు నిర్వాహకుడిని కోరాడు. ఇదే అదునుగా భావించిన మొదటి నేరస్తుడు నేను అంబకంటికి చెందిన వాడిని అని పరిచయం చేసుకుని నమ్మబలికి తన ఖాతాకు ఎవరో పంపినట్లు పంపి 50 వేల నగదు తీసుకొని వెళ్లిపోయాడు. జూలై 27న బాధితుడు బ్యాంక్‌కు వెళ్లి 50 వేలు డ్రా చేయబోగా బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అయినట్లు తెలుసుకొని ఖంగుతిన్నాడని తెలిపారు. బ్యాంక్ అధికారులను వాకబు చేయగా నకిలీ ఖాతా నుంచి మోసం జరిగిందని తెలుసు కొని కుంటాల పోలీసులను ఆశ్రయించాడన్నారు. వెంటనే స్పందించిన పోలీసులు విచారణ చేపట్టి ఈ నెల 6న నేరస్తులను పట్టుకొని వారి నుంచి 8 మొబైల్ ఫోన్లు, 10 ఏటీఎం కార్డులతో పాటు వారి గుర్తింపు కార్డులను స్వా.ధీనం చేసుకున్నారన్నారు. మోసానికి పాల్పడ్డ నేరస్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్పీ వివరించారు. సైబర్ మోసాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కేసు ఛేదిం చడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, భైంసా రూరల్ ఇన్‌స్పెక్టర్ నైలు, కుంటాల ఎస్సై రజినీకాంత్, కుంటాల పోలీస్‌స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభి నందించారు.

గొల్లమాడలో చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్

నర్సాపూర్(జి), ఆగస్టు 07 : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ పేర్కొన్నారు. మండలంలోని గొల్లమాడ గ్రామంలో బుధవారం అధికారులు, ప్రజలతో కలిసి మొక్కల నాటారు. అనంతరం లబ్దిదారులకు సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యంపీడీవో పుష్పలత, తహసీల్దార్ సోమశ్రీనివాస్, నాయకులు మాజీ యంపీటీసీ లక్ష్మన్ పటేల్, గొంద్ర సాగర్, చెన్న మహేశ్, వినోద్ రెడ్డి, చత్రపతి, దీక్షిత్ పటేల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ రద్దయ్యే వరకూ పోరాటం కొనసాగిస్తాం

- దిలావర్‌పూర్ గ్రామస్తులు

దిలావర్‌పూర్, ఆగస్టు 7 : మండలంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమ రద్దయ్యే వరకూ పోరాటం కొనసాగిస్తామని దిలావర్‌పూర్ గ్రామస్తులు స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 15 రోజులకు చేరింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. మా సహనాన్ని చేతగానితనంగా అనుకోవద్దని హెచ్చరించారు. నాయకులు, అధికారులు స్పందించకపోతే తమ కార్యాచరణ తమకు ఉందన్నారు. కొందరు నాయకులు తమలో తమకు విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి నాయకుల సమాచారం తమకు అందుతోందని, ఇప్పటికైనా జాగ్రత్తగా ఉండాలని వారు అన్నారు. ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక ఉద్యమంలో పాలుపంచుకోవాలని గ్రామస్తులు స్పష్టం చేశారు.

సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించండి

- పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించండి
- ఖానాపూర్ సర్కిల్ రివ్యూ సమావేశంలో నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ గంగారెడ్డి

ఖానాపూర్, ఆగస్టు 7 : నేటి సమాజంలో నేరాల నియంత్రణ, నేరస్తుల నిర్ధారణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని ఖానాపూర్ సర్కిల్ పరిధిలోని పోలీసులను నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి ఆదేశించారు. బుధవారం ఖానాపూర్ సర్కిల్ కార్యా లయంలో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి వ్యాపారి స్వచ్ఛందంగా వారి వారి వ్యాపార సముదాయాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా నోటీసులు అందజేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. పోలీసులు మర్యాదగా పలకరిస్తేనే వచ్చిన బాధితులు నిర్భయంగా తమ సమస్యను చెప్పుకునే అవకాశం ఉంటుం దన్నారు. రాత్రివేళల్లో పకడ్బందీ గస్తీ నిర్వ హించాలని సూచించారు. పెట్రోకార్స్, పిటిషన్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై ఎస్సైలకు అవగాహన కల్పించారు. దర్యాప్తులో ఉన్న కేసుల తాలూకు ఫైళ్లను చెక్‌చేసిన డీఎస్పీ దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. 100 డయల్‌పై ఇటీవల ట్రైనింగ్ ముగిం చుకొని బుధవారం విధుల్లో చేరిన ఖానాపూర్ కోర్టు మెజిస్ట్రేట్ జితిన్‌కు మార్ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ ఆయనకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోండి

- భైంసా సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్

లోకేశ్వరం, ఆగస్టు 7 : తపాలా శాఖ వివిధ పొదుపు పథకాలతో పాటు బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ భైంసా సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్ కోరారు. తపాలా శాఖ చేపట్టిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పథకం గురించి మండలంలోని రాజురలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తపాలా శాఖలో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, పార్సల్ బుకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, బ్యాంక్‌లు అందించే సేల మాదిరిగా ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు అందుబాటులోకి వచ్చాయని, బ్యాంక్‌లో పొదుపు ఖాతాలపై అందించే వడ్డీ కన్నా అధికంగా 4 శాతం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి ఖాతా, అబ్బాయిల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు భద్రత కల్పించడానికి తపాలా బీమా అతి తక్కువ ప్రీమియంతో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని రూ. 520 నుంచి రూ. 799 సంవత్సర ప్రీమియంతో పది లక్షల నుంచి 15 లక్షల వరకు ప్రమాద బీమా కల్పించడం జరుగుతుందన్నారు.

బీమా పరిహారం అందజేత...

తపాలా శాఖలో బీమా ప్రీమియం చెల్లించిన లోకేశ్వరం మండల కేంద్రానికి చెందిన ఈరన్న ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా ఆయన కుమారుడు హరీష్‌కు రూపాయలు 10 లక్షల చెక్కును అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీస్ నరేష్ కుమార్, పవన్, బీపీఎంలు అనురాధ, దేవన్న, రాజన్న, రాజేందర్, రాజురా మాజీ సర్పంచ్ ముత్తాగౌడ్, వీడీసీ చైర్మన్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర నుంచి గుట్కా తరలింపు

● సరిహద్దులోని ఓ గ్రామం నుంచి మండలానికి చేరుకుంటున్న గుట్కా

భోథ్, ఆగస్టు 6: మండలం మహారాష్ట్ర సరిహద్దులో ఉండటంతో అక్కడ నుంచి బోథ్, సోనాల గ్రామాలకు వాహనాల్లో గుట్కా తరలి వస్తుంది. అయితే గుట్కా వ్యాపారం మండలం అంతటా కొనసాగుతుంది. మరో వైపు మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న పోతారెడ్డిపల్లి అనే గ్రామం నుంచి గుట్కాను గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రాష్ట్రంలోకి తీసుకు వస్తున్నట్లు తెలిసింది. సోనాల మండల కేంద్రలో ముగ్గురు వ్యాపారులు గుట్కా అమ్మకాలు కొనసాగిస్తుండగా సోనాల గ్రామం పక్కనే ఉన్న ఓ గ్రామంలో ఒకరు తన ఇంటి నుంచి గుట్కాను వివిధ గ్రామాలకు తరలి స్తున్నట్లు సమాచారం.

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15am | INOX జీవీకే వన్ - బంజారాహిల్స్ 11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.55am | ప్రసాద్స్ మల్టీప్లెక్స్ - ఎన్టీఆర్ గార్డెన్స్ 1.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40am | సుదర్శన్ - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 4.40pm
PVR నెక్సస్ - మూసాపేట్ 11.05am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
INOX జీవీకే - మల్కాజ్‌గిరి 11.10am | ఏ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.30am
PVR ఏసియన్ - వరంగల్ 4.40pm | PVR వేణుమాల్ - నిజామాబాద్ 5.20pm

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30 | తార్నాక 70 - ఇసిఐఎల్ 11.15am
జీవీకే వన్ - మదీనగూడ 2.45pm | ప్రసాద్స్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.55am
లూలూ మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm | జీవీకే మాల్ - కూకట్‌పల్లి 1.30pm
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00pm | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.15pm
జీఎస్ఎమ్ మాల్ - మియాపూర్ 2.30pm | మూవీమ్యాక్స్ - మాలాకి 7.00pm
ప్రసాద్స్ మల్టీప్లెక్స్ - ఏ.ఎస్.రావు 7.20pm | ఏ.ఎం.బి సినిమాస్ - చందానగర్ 10.30pm

RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.15pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am | PVR గలేరియా - పంజాగుట్ట 11.05am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

RAJENDRA FILMS 9848162553

రేపే బ్రహ్మాండమైన విడుదల

విజయ్ సేతుపతి, సమంత, పుష్ప ఫేమ్ ఫహద్ ఫాసిల్, రమ్యకృష్ణ, మిస్కిన్ నటించిన బారీ చిత్రం

VIJAY SETHUPATI IN DIFFERENT CHARACTER



మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | మెట్రో 70ఎంఎం - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అరియాపూర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీరామ 70 ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ మల్టీప్లెక్స్ - ఎన్టీఆర్ గార్డెన్స్ 4.25pm | ఎంఫ్లెక్స్ మాల్ - అత్తాపూర్ 4.35pm
ఇన్‌ఆర్బిట్ మాల్ - హైటెక్‌సిటీ 10.20am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30pm
పీవీ ప్లాటినం - కొండాపూర్ 4.20pm | మూవీమ్యాక్స్ మాలాకి 11.00,5.00,11.00
ప్రసాద్స్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.30am | ఏ.ఎం.బి సినిమాస్ - చందానగర్ 1.15pm

LACHHURAM PRODUCTIONS 9848028739

రేపే బ్రహ్మాండమైన విడుదల

ALL TIME CLASSIC MOVIE



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30

శాంతి 70 - నారాయణగూడ 7.30,11.00,2.15,6.00,9.30
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45am | జీఎస్ఎమ్ - మదీనగూడ 7.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.45pm | నెక్సస్ సత్య - కవాడిగూడ 2.45pm
PVR ఆర్కే - బంజారాహిల్స్ 11.45am | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 12.10pm | 11.30am

SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీకృష్ణ 70ఎంఎం - అరియాపూర్ | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల | వెంకటసాయి 70 - కేసర
INOX జీవీకే - మదీనగూడ 5.10pm
INOX నెక్సస్ సత్య - కవాడిగూడ 1.40pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm

ONE MEDIA THRO GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల




తార్నాక 70 - ఇసిఐఎల్ 2.15,6.15,9.15 | ఆరాధన 70ఎంఎం - తార్నాక 2.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,6.15 | శ్రీకృష్ణ 70 - సంఘమిత్ర 11.30,2.30,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | విష్ణుమాధవ సత్యం - అమీర్‌పేట్



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SURAKSH ENTERTAINMENT MEDIA 9133164555

SUPER HIT నేడే చూడండి



PVR ప్రసాద్స్ - ఎన్టీఆర్ గార్డెన్స్ 10.20am | ప్రసాద్స్ మల్టీప్లెక్స్ - ఏ.ఎస్.రావు 7.35pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm | ప్రసాద్స్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.40am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm | ఏషియన్ రాధిక - కాప్రా 10.35am
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm | ఏంజెలిక్ మల్టీప్లెక్స్ - నార్సింగి 4.30pm
PVR మిరాజ్ - ఎర్రగడ్డ 4.50pm | ఏ.ఎం.బి సినిమాస్ - బాలానగర్ 10.40pm
PVR మిరాజ్ - మియాపూర్ 5.20pm | ఏ.ఎం.బి సినిమాస్ - చందానగర్ 10.40pm
జీఎస్ఎమ్ - మదీనగూడ 2.05pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.10pm
నెక్సస్ సత్య - కవాడిగూడ 1.25pm | మూవీమ్యాక్స్ - మాలాకి 1.00pm
మంత్రామాల్ - అత్తాపూర్ 5.25,11.15 | ఏ.ఎం.బి సినిమాస్ - చందానగర్ 4.35pm

PVR INOX PICTURES RELEASE: 9963883444

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70 - సికింద్రాబాద్ | వెంకటరమణ - కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | కృష్ణ 35 ఎ/సి - కాటేదాన్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ - కాచిగూడ | సినీప్లానెట్ - కొంపల్లి | కృష్ణ 35 ఎ/సి - కాటేదాన్ | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | సంపూర్ణ 70 - వనస్థలిపురం | సరిత 70 ఎ/సి - అల్వాల్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ | తారక్ కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● రైతు కార్పొరేషన్ సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

సారంగాపూర్, ఆగస్టు 7 : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రైతు కార్పొరేషన్ సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో గల విత్తనాల అభివృద్ధి కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విత్తనాల అభివృద్ధి సంస్థ తయారు చేస్తు న్నటువంటి విత్తనాలపై సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేట్ సంస్థలు తయారు చేస్తున్న విత్తనాల వల్ల కలిగే లాభాలపై, ప్రభుత్వ సంస్థలు తయారు చేస్తున్న విత్తనాల వల్ల కలిగే లాభాలపై రైతులకు వివరించారు. ప్రభుత్వ విత్తనాల సంస్థలు రైతులకు లాభం కలిగే విధంగా పని చేస్తున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. రైతు రుణ మాఫీతో పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతులందరూ ప్రభుత్వం తయారు చేస్తున్న విత్తనాలను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం రైతులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, కిసాన్ సెల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అట్ల పోతరెడ్డితో పాటు అధికారులు నర్సింహారెడ్డి, వినయ్, ఆదినారాయణ రెడ్డి, అతుల్ కుమార్, రైతులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రైతు కార్పొరేషన్ సంస్థ చైర్మన్

'వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నార్నూర్, ఆగస్టు 7 : భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ వర్షపు నీరునిల్వ ఉండకుండా చూడాలని హాస్పిటల్ వైద్యాధికారి ఉపేందర్ అన్నారు. బుధవారం ఆసుపత్రి ఆధ్వర్యంలో నార్నూర్ మండల కేంద్రం గ్రామ పంచాయతీలో ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించి పేదవారికి ఉచిత వైద్యాన్ని అందిస్తూ అవసరమైన మందులు కూడా ఫ్రీగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు రోగులకు పలు ఆరోగ్యసలహాలు, సూచనలు చేశారు. సీజన్ వ్యాధులైన డయేరియా, డెంగ్యూ, మలేరియా, మెదడు వాపు వ్యాధి అతి సార వ్యాధుల గురించి తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇందులో వైద్యులు ఉపేందర్‌జాదవ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు


రామరావును సన్మానిస్తున్న అధికారులు

కుబీర్, ఆగస్టు 7 : మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న రామారావును బుధవారం కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మోహన్‌సింగ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగికి మంచి గుర్తింపు ఉంటుం దన్నారు. కార్యక్రమంలో అధికారులు నవనీత్‌కుమార్, రహమాన్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'ఏటీఎం సెంటర్ సేవలు అందించండి'

నార్నూర్, ఆగస్టు 7: నార్నూర్ గ్రామానికి చెందిన యువకులు ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌ను బుధవారం కలిశారు. ఫోన్ చేసి ఏటీఎం సర్వీస్ సెంటర్ సేవలపై ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న బ్యాంక్ మేనేజర్ సమస్య పరిష్కారం చేస్తాను అన్నారు. గ్రామస్థులు 24 గంటలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. గిరిజన ప్రాంతప్రజలకు ఆర్థిక పరంగా ఇబ్బందులు కలిగినపుడు ఏటీఎం అవసరం ఉంటుందన్నారరు. లావాదేవిలు సక్రమంగా జరగాలంటే వారికి ఏటీఎం సేవలు 24గంటల పాటు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ ప్రాంతం వారికి బ్యాంక్ సేవలు చాలా అవసరం, ఇక్కడి అమాయక దళిత గిరిజన ప్రజల నుంచి మైక్రో పెయిన్స్ వారు అధిక దోపిడి చేస్తున్నారు. ప్రజలు వారి దగ్గర నుంచి వెయి రూపాయి ఇస్తే వారు రూపాయలు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. ఏటీఎం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అన్నబావు జయంతి వేడుకలు

తానూర్, ఆగస్టు 7 : మండలంలోని కోలూర్ గ్రామంలో మంగళవారం అన్నబాహుసాతే 104వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా అన్నబాహుసాతే విగ్రహానికి పూల మాలలు వేసి ఎస్సై లోకం సందీప్, అన్నబాహు సాతే క్రాంతిసేన ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భాలేరావులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నబాహుసాతే మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, వారు రచించిన కదంబరీలు, రచనలు, గ్రంథాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల ప్రధాని మోదీ, సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అన్న బాహు సాతే క్రాంతిసేన ఫోర్స్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రబాన్ గణపతి, రిటైర్డ్ ఏఆర్ ఎస్సై గంగాధర్, సినిమా డైరెక్టర్ కొత్తూర్ శంకర్, దర్పత్‌బాయి, సురేఖబాయి, మహిళలున్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించండి


రైతులు సాగుచేస్తున్న పంటను పరిశీలిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

కుభీర్, ఆగస్టు 7 : రైతులు పంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని ముధోల్ ఏరువాక కేంద్రం పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.కే.విజయ్ అన్నారు. బుధవారం మండలంలోని రాజురా గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. పంటలో యాజమాన్య పద్ధతుల గురించి వివరించి, పసుపు రంగు జిగురు అట్టలు ఎలా అమర్చాలి, పద్ధతులు, దాని వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. సోయపంటలో తెల్లదోమ నివారణకు పసుపు రంగు అట్టల గురించి వివరించారు. కార్య క్రమంలో శాస్త్రవేత్తలు డా.కార్తిక్, ఏఈవో సాయికృష్ణ, రైతులు తదితరులున్నారు.

న్యాయవాదులపై పోలీసుల దాడిని ఖండించాలి

● ఖానాపూర్ బార్ అసోసియేషన్


ఖానాపూర్‌లో విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఖానాపూర్, ఆగస్టు 7 : సిరిసిల్ల, జనగామ కోర్టులలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడాన్ని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఖానాపూర్ బార్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధ వారం ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో కోర్టు విధులను బహిష్కరించి న్యాయ వాదులు తమ నిరసనను తెలియజేశారు. న్యాయవాదులపై దౌర్జన్యాలకు పాల్పడిన పోలీ సులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. లేనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సత్యనారాయణ, వెంకట్ మహేం ద్ర, మట్టేరి రాజశేఖర్, బాశెట్టి శివకుమార్, ఆసి ఫ్, కమలాకర్, కాజా, పరమేశ్వర్, తదిత రులున్నారు.

హర్‌ఘర్ తిరంగా అభియాన్‌ను విజయవంతం చేయాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి

ఖానాపూర్, ఆగస్టు 7 : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆగస్టు 15వ తేదీన నిర్వహించనున్న హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఖానాపూర్‌లోని విశ్రాంతి భవనంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్యతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆగస్టు 15వ తేదీన ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ప్రతి బూత్ పరిధిలో యువమోర్చా, మహిళా మోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కమల్‌నయన్, ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, పెంబి మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శి కొండవేణి రమేష్, పెద్ది రమేష్, పుప్పాల ఉపేందర్, సీనియర్ నాయకులు పొద్దుటూరు గోపాల్ రెడ్డి, గాడ్పు రవీందర్, మదిరే శ్రీనివాస్, కంతి లింబాద్రి, పుప్పాల పవన్, అనిల్ రావు, ఎనగందుల రవి, నల్లూరి శ్రీధర్, కర్ణాటక భీమన్న, రాజేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలు

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 7 : ఈ నెల 18 నుంచి 25 వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలంగాణ గౌడజన జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ తెలిపారు. బుధవారం నిర్మల్‌లో నిర్వహించిన మోకుదెబ్బ సమావేశంలో పాల్గొన్నారు. పాపన్న గౌడ్ చరిత్ర ప్రజలకు తెలియజేస్తూ జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలోని ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జీలను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి పలు జిల్లాల నుండి అధ్యక్షులు స్వామి గౌడ్, రవీందర్ గౌడ్, రామారావు గౌడ్ పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జిగా ఆంజనేయ గౌడ్ నియమితులు కాగా నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలకు అమరవేణి నర్సాగౌడ్ నియమితుల య్యారు. సంఘ సభ్యత్వం, బలోపేతానికి నిర్ణయించారు.

డిప్యూటీ సీఎం సభకు బయలుదేరిన నాయకులు

ముథోల్, ఆగస్టు 7 : ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామంలో నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభకు ముథోల్ నియోజకవర్గంలో ఆయా మండలాల నుంచి మాజీఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ సభలో పాల్గొనేందుకు ముథోల్ మండల ఇన్‌చార్జి రావుల గంగారెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రత్యేక వాహనాలలో బయలుదేరి వెళ్లారు.

ఉప ముఖ్యమంత్రికి సన్మానం

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 7: ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాల శ్రీకారానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి హెలిప్యాడ్ వద్ద తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతు కండువాతో సన్మానించారు. అనంతరం భట్టి విక్రమార్క నాడు పాదయాత్ర సమయంలో పిప్పిరి గ్రామానికి ఇచ్చిన హామీల అమలులో భాగంగా పిప్పిరి గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

రైతులను ఇబ్బంది పెట్టకుండా చర్యలు

ఖానాపూర్, ఆగస్టు 7 : తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో కొంతమంది బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రైతుబంధు కమిటీ జిల్లా మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చిన రుణమాఫీ మొత్తం కాకుండా ఖానా పూర్‌లోని కొన్ని బ్యాంకుల అధికారులు తిరిగి రుణాన్ని ఇచ్చే క్రమంలో కోతలు విధిస్తున్నట్లు పలు వురు రైతులు చెబుతున్నారన్నారు. బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా రుణమాఫీ వచ్చిన మొత్తాన్ని తిరిగి కొత్త రుణం రూపంలో రైతులకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ ఎస్ రైతు విభాగం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామన్నారు.

సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు

నర్సాపూర్(జి), ఆగస్టు 07 : మం డల కేంద్రంలోని వ్యాపారస్తులతో స్థానిక పోలీస్‌స్టేషన్ బుధవారం ఎస్సై మునిగెల హన్మాండ్లు సీసీ కెమరాల వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రోడ్డు వైపు వ్యాపారం చేసే యజమానులు తమ షాపులలో సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు కాత్రే బాలీజీ, రమేష్ రెడ్డి, షైమద్‌పాషా, మోయినొద్దీన్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

నర్సాపూర్(జి), ఆగస్టు 07 : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ పేర్కొన్నారు. మండలంలోని గొల్లమాడ గ్రామంలో బుధవారం అధికారులు, ప్రజలతో కలిసి మొక్కల నాటారు. అనంతరం లబ్దిదారులకు సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యంపీడీవో పుష్పలత, తహసీల్దార్ సోమశ్రీనివాస్, నాయకులు మాజీ యంపీటీసీ లక్ష్మన్ పటేల్, గొంద్ర సాగర్, చెన్న మహేశ్, వినోద్ రెడ్డి, చత్రపతి, దీక్షిత్ పటేల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి'

ఖానాపూర్, ఆగస్టు 7 : ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా హామీల అమలులో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. హామీలను వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో నేడు సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు జక్కుల రాజన్న, పూసం లక్ష్మణ్, మంతు, నాగోరావు, రాము, బాపురావు, లక్ష్మీ, గంగామణి, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 7 : ఎయిడ్స్ నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా ఎయిడ్స్, కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమ అధికారి గజానన్ అన్నారు. యువజన ఉత్సవ కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఐవీ ఎయిడ్స్ అవగాహనపై డిగ్రీ కళాశాల విద్యార్థులకు బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 2కే, 5కే పరుగు పందెం నిర్వహించారు. హెచ్‌ఐవీ నివారణ చర్యలు ప్రతీఒక్కరు చేపట్టాలని తద్వారా వ్యాధి నివారణ సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 7 : న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్ డిమాండ్ చేశారు. జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాదుల దంపతుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తూ బుధవారం ఆదిలాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి న్యాయవాదులు నిరసన చేపట్టారు. న్యాయవాదులపై దాడికి పాల్పడ్డ పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నగేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 7 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర రావు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ కమలాకర్, సత్యనారాయణలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని, బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని, బ్యాంక్ అకౌంట్ ఉన్నప్పుడే బ్యాంకు సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆర్థిక ఖర్చులకు అనుగుణంగా బడ్జెట్ ప్రణాళిక రూపొందించుకొని డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ముథోల్ వారసంత రూ.91 వేలకు వేలం

ముథోల్, ఆగస్టు 7 : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ వారసంత 2024- 2025 సంవత్సరానికి గాను బుధవారం వారసంత వేలంపాటను మేజర్ పంచాయతీ ఈవో ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో బహిరంగ వేలంపాట నిర్వహించగా గ్రామానికి చెందిన బి.సాయినాథ్ రూ.91 వేలకు దక్కించుకున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అనూష, మాజీ ఎంపీటీసీ దేవోజి భూమేష్, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, మాజీ వార్డుసభ్యులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత కార్మికుడికి సన్మానం

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 7 : నిర్మల్ చేనేత సహకార సంఘ నిర్వాహకుడు మాచర్ల అంజన్నను బుధవారం బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు రజని, ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ ఘనంగా సన్మానించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ... చేనేత వస్త్రాలను ప్రజలు ఆదరించాలని కోరారు. శోభ పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 7 : నిర్మల్‌లోని పంచశీల్ బీఎడ్, డీఈడీ కళాశాలలో బుధవారం మహిళా సాధికారితపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారిత కేంద్రం మిషన్ శక్తి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, లింగ వివక్ష, సఖి నిర్వహణ, చైల్డ్ సర్వీస్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, మౌనిక, ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'డీఐ రామిరెడ్డిని డిస్మిస్ చేయాలి'

లక్ష్మణచాంద, ఆగస్టు 7 : షాద్‌నగర్‌లో దొంగతనం పేరుతో దళిత మహిళ సునీతపై అమానవీయంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు రవీందర్ మహారాజ్ బుధవారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సంఘటనకు బాధ్యుడైన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిని సస్పెండ్ చేయడం మాత్రమే కాదు డిస్మిస్ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై కేసు పెట్టి జైలులో వేయాలని ప్రభుత్వానికి కోరారు. బాధితురాలికి, వారి కుటుంబానికి భరోసా కల్పించేలా ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించి 25 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టింపు లేని పాలన నడుస్తుందని ఎద్దేవా చేశారు. దళితుల పట్ల అన్ని ప్రభుత్వాలు పట్టింపు లేనితనాన్ని అవలంబిస్తున్నాయని, బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ సభ్యులు కల్లూరు సుధాకర్, సొన్న భూమేష్ మహారాజ్, కందూరు వినోద్, కూనింటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.










ఆంధ్రజ్యోతి

andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.8। కనిష్ఠం 24.2



ఆదిలాబాద్

జిల్లా వార్తలు

గురువారం 8 ఆగస్టు 2024



పిప్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి, పక్కనే ఎమ్మెల్యేలు వెడ్మబొజ్జు, అనిల్‌జాదవ్, కలెక్టర్ రాజార్షిషా



మాట.. నిలబెట్టుకుంటాం

- అండగా నిలిచిన జిల్లా ప్రజలను మరిచిపోలేను
- ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల రూపాయల ఆర్థిక సహాయం
- త్వరలోనే పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- అన్ని జిల్లాల కంటే ఆదిలాబాద్‌ను ముందుంచుతాం
- పిప్రి లిఫ్టిరిగేషన్ నిర్మాణానికి రూ.45 కోట్ల నిధులు మంజూరు
- కుప్టి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తాం
- పాదయాత్రలో భాగంగా బస చేసిన ప్రతీ గ్రామాన్ని సందర్శిస్తా..
- పిప్రి బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క



● వన మహోత్సవలో భాగంగా మొక్కను నాటి నీళ్లు పోస్తున్న ఉప ముఖ్యమంత్రి

ఆదిలాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): 'జిల్లా ప్రజలు ఆశీర్వదించడంతోనే రాష్ట్రంలో ఇందిరమ్మరాజ్యం వచ్చింది. పీపుల్స్‌మార్చ్ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి మాట నిలబెట్టుకుంటాం' అని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలంలో గల పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు తెలుసుకునేందుకు గతేడు మార్చి 16న పిప్రి గ్రామం నుంచి పాదయాత్రను ప్రారంభించి జూలై 2న ఖమ్మంలో పూర్తి చేశామన్నారు. వడదెబ్బ బారిన పడి ఆరోగ్యం సహకరించకపోయినా.. రాష్ట్ర ప్రజల కోసమే పాదయాత్రను చేపట్టామని, ప్రజల గుండె చప్పుడు విని.. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజల అవసరాలే ప్రభుత్వ ఎజెండాగా అందరిని కలుపుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన తొలిరోజే ఆరు గ్యారంటీలలో మొదటిసారి మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. అలాగే పేదల వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశ్రీని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచడం జరిగిందన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షలు

ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టివిక్రమార్క తెలిపారు. మొదటి సంవత్సరమే 4లక్షల 50 వేల ఇళ్లు కట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతీ ఇంటి కిరూ.5లక్షలను కేటాయించి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకైతే అదనంగా మరో లక్షను కలిపి రూ.6లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. ప్రతీ రూపాయి ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని, దుబార ఖర్చు కాకూడదన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించామని, అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే 35వేల ఉద్యోగాల నియామక పత్రాలను అందించామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించి చూపించడం జరిగిందన్నారు. గ్రూప్-1, 2, విద్యుత్ శాఖ, సింగరేణిలో ఉద్యోగాల భర్తీకి సంబంధించిన జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించామని తెలిపారు. వృథాగా పోతున్న నీటి వనరులను ఒడిసి పట్టేందుకు చిక్‌మాన్, కుప్టి, త్రివేణి సంగమం, పులిమడుగు, ఆడ ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని భట్టి పేర్కొన్నారు.



● బోథ్ నియోజకవర్గ సమస్యలను డిప్యూటీ సీఎంకు విన్నవిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల‌జాదవ్

ఆదిలాబాద్ అందమైన జిల్లా..

గత ప్రభుత్వ హయాంలో ధరణి తీసుకొచ్చి భూమిపై హక్కు లేకుండా పోయింది. ధరణిని బంగాళఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పడం జరిగిందన్నారు. చెప్పినట్టుగానే ధరణిపై సబ్ కమిటీని వేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. మేధావులు అందరితో చర్చించాకే ధరణి పై నిర్ణయం తీసుకుంటామన్నారు. ధరణిపై మరింత చర్చ జరుగాల్సి ఉందన్నారు. న్యాయబద్ధంగా పేదలకు వెదురు కలపను సరఫరా చేసి న్యాయం చేస్తామన్నారు. ఇంద్రవెల్లి మండలం కుమ్మరితండా వాసులు కోరిన విధంగా కుండల తయారీకి కావాల్సిన మట్టిని తరలించే ఏర్పాట్లు చేస్తామన్నారు. రాష్ట్రంలోనే ఆదిలాబాద్ అందమైన జిల్లా అని, కానీ వెనుకబడిన జిల్లాగా చెప్పుకోవడం చాలా బాధగా ఉందన్నారు. ఈ జిల్లాను రాష్ట్రంలోని అన్నిజిల్లాల కంటే ముందు ఉంచుతామన్నారు.

పిప్రి లిఫ్టిరిగేషన్‌కు రూ.45కోట్లు

కడెం వాగుపై పిప్రి లిఫ్టిరిగేషన్‌కు రూ.45కోట్లు మంజూరు చేశామని, అలాగే అంబేద్కర్ భవన్‌కు నిధులు మంజూరు చేస్తామని భట్టి తెలిపారు. బడ్జెట్ తయారు చేసేటప్పుడు చివరిక్షణంలో త్రివేణి సంగమం, చిక్‌మాన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించామన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుకు ఫోన్ చేసి ప్రతిపాదనలు తీసుకుని రాత్రికి రాత్రే బడ్జెట్‌లో పెట్టి ప్రాజెక్టులకు సంబంధించిన నిధులను మంజూరు చేశామన్నారు. బడ్జెట్‌లో ట్రైబల్ వెల్ఫేర్‌కు రూ.17వేల కోట్లకుపైగా నిధులు మంజూరు చేశామన్నారు. బోథ్ నియోజకవర్గ ప్రజల చిరకాలవాంచ కుప్టి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీటిని అందిస్తామన్నారు. గిరిజన విద్యార్థులకు నైపుణ్యం కల్పించి స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తామని, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్దఎత్తున రూ.35వేల కోట్లకు పైబడి బడ్జెట్‌లో నిధులను కేటాయించామన్నారు. నిర్మల్ జిల్లాలోని సదర్మాట్ పనులను నెల రోజుల్లోపు పూర్తి చేసి నీళ్లు అందించడం జరుగుతుందన్నారు. మరో మూడు నాలుగు మాసాల్లోనే చనకా-కోర్టా ప్రాజెక్టు పనులను పూర్తిచేస్తామని, పెన్‌గంగా ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందిస్తామన్నారు. బోథ్ నియోజక వర్గంలోని బుగ్గారాం, తేజాపూర్ లిఫ్టిరిగేషన్‌లను మంజూరు చేస్తామన్నారు. మరో 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెడ్మబొజ్జు, పాయల శంకర్, అనిల్ జాదవ్, కలెక్టర్ రాజార్షిషా, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్త, ఎస్పీ గౌస్‌ఆలం, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన బహిరంగ సభ

బజార్‌హత్నూర్: మండలంలోని పిప్రి గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పర్యటన బుధవారం విజయవంతంగా ముగిసింది. హామీలు అమలులో బాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎస్డీఎస్‌డిఎఫ్ రూ.15కోట్లతో 9రోడ్ల నిర్మాణం, రూ.2కోట్లతో వాంకిడి సబ్‌స్టేషన్ నిర్మాణం, రూ.3.5కోట్లతో పిప్రిలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఎన్నికలలో భాగంగా పీపుల్స్‌మార్చ్ పాదయాత్రను పిప్రి గ్రామం నుంచి ప్రాంభించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. మళ్లీ ఇక్కడికే వచ్చి విజయోత్సవ సభను నిర్వహించుకుందామని గ్రామస్థులకు మాట ఇచ్చిన విధంగా.. గతేడాది మార్చి 16వ తేదీన పర్యటన ఖరారైంది. కానీ పార్లమెంటు ఎన్నికల కోడ్ అదేరోజున రావడంతో తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

ఉపముఖ్యమంత్రి భట్టి పర్యటన సాగిందిలా..

ఇచ్చోడ: బజార్‌హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామానికి మధ్యాహ్నం 12:15 నిమిషాలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిప్రి గ్రామానికి చేరుకున్నారు. హెలీప్యాడ్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎంకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావ్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌లు ఘనంగా స్వాగతం పలికారు. హెలీప్యాడ్ స్థలం నుంచి ప్రత్యేక వాహనాల కాన్వాయ్‌లో బయలదేరి సభ ప్రాంగణానికి చేరుకున్నారు. మొదటగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన, అనంతరం పిప్రిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మెక్కలునాటారు. అనంతరం పక్కనే ఉన్న మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అక్కడి నుంచి పిప్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి సభకు హాజరయ్యారు.

సంక్షిప్త సమాచారం



నూతనంగా నిర్మిస్తున్న మురికి కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో, సీపీవో

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తాంసి, ఆగస్టు 7: ప్రస్తుతం వర్షాకాలమైనందున పరిసరాల పరిశుభ్రతను పాటించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సీపీవో సత్యనారాయణ అన్నారు. బుధవారం తాంసి, పాలోడి, జామిడి గ్రామాలలో పారిశుధ్యం పనులను ఆయన పర్యవేక్షించారు. ఇళ్ల చుట్టూ మురికి నీరు చేరి ఉండకుండా ఉండేందుకోసం మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వ్యాధులు వ్యాపించకుండా తగినచర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈయనతో పాటు ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి, కార్యదర్శి గంగన్న, తదితరులు ఉన్నారు.

నేడు అబ్కారీ శాఖలో పట్టుబడిన వాహనాలకు వేలం

ఇచ్చోడ, ఆగస్టు 7: ఇచ్చోడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన పలు వాహనాలకు గురువారం మధ్యాహ్నం 2గంటలకు వేలం వేయడం జరుగుతుందని అబ్కారీశాఖ సీఐ జుల్ఫికర్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇచ్చోడ ఆవరణలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వై.హిమశ్రీ ఆధ్వర్యంలో ఈ వేలంపాటను నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గలవారు ప్రభుత్వం ద్వారా నిర్దేశించబడిన ధరావతు సొమ్మును చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.

రేపు ఆదివాసీ జెండాల ఆవిష్కరణ

ఉట్నూర్, ఆగస్టు7: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆదివాసీ అన్ని గూడాలలో ఆదివాసీ జెండాలను ఆవిష్కరించాలని రాయిసెంటర్ జిల్లా మేడి మేస్రం దుర్గు పటేల్ పిలుపునిచ్చారు. బుధవారం ఉట్నూర్ మండలకేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు, మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావుతో కలిసి మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8గంటల వరకు ఆదివాసీ గూడాల్లో జెండాలు ఆవిష్కరించి అనంతరం ఉట్నూర్‌లోని కొమురం భీం ప్రాంగణంలో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ సహకారంతో ఉట్నూర్‌లో బ్రహ్మాండంగా ఆదివాసీ దినోత్సవానిన నిర్వహిస్తున్నందున ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇందులో మరప బాజీరావ్, హనుమంతరావు, ఆత్రం తిరుపతి, కొమురు వినాయక్, తదితరులున్నారు.

స్వచ్ఛదనంతో గ్రామాల పరిశుభ్రత

● ఇంద్రవెల్లిలో పర్యటించిన డీపీవో ఆర్.శ్రీలత ● గ్రామాల్లో మూడో రోజూ 'స్వచ్ఛదనం-పచ్చదనం' ● పాల్గొన్న అధికారులు, సిబ్బంది

ఇంద్రవెల్లి, ఆగస్టు 7: పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛదనంతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని డీపీవో ఆర్.శ్రీలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని భీంనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల-1లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు నిర్వహించిన పారిశుధ్య పనులు, ఇంకుడుగుంతలు, నీటి నిల్వ లేకుండా చేయడం వంటి కార్యక్రమాల్ని పరిశీలించారు.



భీంనగర్ కాలనీలో ఇంకుడుగుంత ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న డీపీవో

సామూహిక ప్రదేశాలలో ఇంకుడు గుంతలు గుర్తించడం, ఉపయోగించుటకు అవగాహన కల్పించాలని నీటి నిల్వ ప్రదేశాలు, చిన్న పాటి గుంతలు, మురికి కాలువలు, నీటి నిల్వను పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయాలు, సామూహిక ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం ఇంటింటికి మొక్కలు పంచే కార్యక్రమాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు అన్నింటినీ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ ఈవో సంజీవ్‌రావు, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● రోడ్డు మరమ్మతులను పరిశీలించిన కమిషనర్

ఆదిలాబాద్ రూరల్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎండి ఖమర్ అహ్మద్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మూడో రోజు పట్టణంలో గుంతలమయమైన రోడ్లను ఈ సందర్భంగా మట్టితో పూడ్చి చదును చేశారు. ఈ పనులను దస్నాపూర్ వద్ద కమిషనర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భరత్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

● మండల ప్రత్యేకాధికారి రవీందర్

నేరడిగొండ, ఆగస్టు 7: ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బొందిడికి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో మురుగు కాలువలనుశుభ్రం చేయించారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటునే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్‌వీర్, ఎంపీఓ లక్ష్మణ్, స్థానిక నాయకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రూమ్ టు రీడ్ పుస్తకాలు

ఇచ్చోడ, ఆగస్టు, 7: పిల్లల్లో అభ్యసన సామర్థ్యాల పెంపునకు 1వ, రెండవ తరగతి విద్యార్థులకు వికాసం-1, వికాసం-2 పుస్తకాలు ఎంతో దోహదపడతా యని ఎంఈవో ఉదయ్‌రావ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుకు రూమ్ టూ రీడ్ సంస్థ ఆధ్వర్యంలో అందజేసిన పుస్తకా లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇచ్చోడ, సిరికొండ మండలాలకు పుస్తకాలను అవిష్కంచడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానోపాధ్యాయుడు హేమన్‌రావు, రూమ్ టూ రీడ్ ప్రతినిధులు విజయ్, ఉదయశ్రీ, సీఆర్‌పీ శ్యామ్ సుందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్ జగదీష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష : ఎంపీడీవో

తలమడుగు, ఆగస్టు 7: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పల్లి(బి), పల్సి(కె), సఖినాపూర్, దేవాపూర్, చర్లపల్లి, కొడత్, కుచలాపూర్ పలు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీ, క్లోరినేషన్, శానిటేషన్ పనులు చేపట్టారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇది వర్షాకాలం కావున నీటి జలాలు మారుతూ ఉంటాయి.కావున అందరూ తాగే నీటిని గోరువెచ్చగా చేసుకుని తాగాలని ఇంటి ముందర గుంతలు లేకుండా చూడాలి, చుట్టూ పక్కల పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంచుకోవాలి, ఎక్కడికైనా వెళ్లివస్తే కచ్చితంగా చేతులు, కాళ్లు సబ్బుతో కడుక్కోవాలి లేదా మన వెంట బయట ఉన్న బ్యాక్టీరియా క్రిములు వచ్చి ఇంట్లో చేరి మనల్ని రోగాల బారిన పడేలా చేస్తాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతీరోజు సాయంత్రం వేప ఆకుల పొగ వేయడం ద్వారా డెంగ్యూకు సంబంధించిన దోమలను ఈగలను తరిమికొట్టవచ్చని తెలిపారు. అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు బాలింతలకు పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం జడ్పీ ఎస్ఎస్‌పల్లి(బి) గ్రామం పాఠశాలను సందర్శించి మిడ్ డే మిల్స్ రికార్డులను పరిశీలించారు.

● తల్లిపాల వారోత్సవాల ముగింపు

ఆదిలాబాద్ రూరల్: తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లోని కొత్త కుమ్మరివాడ, శ్రీరాంపూర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి పాల్గొన్నారు. 100 డేస్ స్పెషల్ అవేర్నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా మహిళలకు చట్టాలు, హెల్ప్ లైన్ నంబర్స్‌తోపాటు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ రేఖ, పద్మ, ఆశ రజిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న ఎంపీడీవో చంద్రశేఖర్



మాట్లాడుతున్న మహిళా సాధికారికత జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి



జలపాతం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీవో, డీఎఫ్‌వోలు

పొచ్చెర జలపాతాన్ని సందర్శించిన కలెక్టర్

బోథ్, ఆగస్టు 7: పొచ్చెర జలపాతాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ గౌస్‌ఆలం, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్త, డీఎఫ్‌వో ప్రశాంత్ పాటిల్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ జలపాతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జలపాతం అందాలను తిలకించారు. పిప్పిరి గ్రామంలో డిప్యూటీ సీఎం పర్యటన అనంతరం జలపాతాన్ని చూసేందుకు రావడం జరిగింది. ఇందులో ఎస్సై బి.రాము, రేంజి అధికారి ప్రణయ్‌లు ఉన్నారు.

ఐటీడీఏ బీఎడ్ కళాశాల తనిఖీ చేసిన అఫిలియేషన్ కమిటీ బృందం

ఉట్నూర్, ఆగస్టు7: ఉట్నూర్ మండల కేంద్రంలోని కమురంభీం ప్రాంగణంలో ఉన్న బీఎడ్ కళాశాలను బుధవారం కాకతీయ యూనివరిసటీ అనుబంధ గుర్తింపు కమిటీ తనిఖీ చేసింది. బీఎడ్ ఖళాశాలప్రాంగణానికి కమిటీ బృందం రాగానే కళాశాల ప్రిన్సిపల్ మేస్రం మనోహర్, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కళాశాలలో ఉన్న వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజనచాత్రోపాధ్యాయులకు కల్పిస్తున్న వసతులను ప్రాజెక్టు అధికారి ప్రత్యేక చొరవ చూపించి వసతులు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని కమిటీ డీన్ ప్రొఫెసర్ రామచందర్, ప్రొఫెసర్ రామ్నాథ్‌కిషన్, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, కాకతీయ యూనివర్సిటీ బోర్డు ఆఫ్ స్టడిస్ చైర్మన్ రణదీర్‌రెడ్డిలు అన్నారు. ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం కళాశాల నడుస్తుందని, చాత్రోపాధ్యాయులు మీకు కల్పించిన వస్తువులను వినియోగించి భవిష్యత్తుల విద్యపరంగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాథోడ్‌మాణిక్‌రావు, రామారావు, రవి, రాందాస్, డివిరావు, బానోతుజగన్, మడావి శ్రీనివాస్, జాదవ్‌కపిల్‌కుమార్, రాథోడ్‌సుష్మితవిటల్‌లున్నారు.

రెవెన్యూ డివిజన్ ఊసెత్తని డిప్యూటీ సీఎం

బోథ్, ఆగస్టు 7: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం బజార్హత్నూర్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అయితే బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తారని ఆశతో ప్రజానీకం ఎదురుచూశారు. అయితే డిప్యూటీ సీఎం ఆ విషయమై ప్రకటన చేయకపోవడంతో స్థానికులలో నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. స్థానిక శాసన సభ్యుడు జాదవ్ అనిల్ ఈ విషయమై భట్టి విక్రమార్క ముందు ప్రస్తావించినా డిప్యూటీ సీఎం స్పందించ లేదు. కాగా త్వరలో వచ్చేనెల సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాల వారు అంటున్నారు. ఆ సమయంలో రెవెన్యూ డివిజన్ ప్రకటన చేసే ఆస్కారం ఉందని పార్టీ వర్గాల వారు అంటున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి : ఎమ్మెల్యే అనిల్

నేరడిగొండ, ఆగస్టు 7: బోథ్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు. బుధవారం బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కను ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజక వర్గంలోని ఆయా గ్రామాలకు రోడ్డు సౌకర్యాలను కల్పించాలని అన్నారు. అలాగే బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని, మోర్కండి నుంచి బరంపూర్ వరకు పారెస్టు క్లీయరెన్స్ ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా కుప్టి ప్రాజెక్టుతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న ఆయకట్టులను నిర్మించాలని కోరారు. అలాగే ఆడగామ, పిప్రి గ్రామాల్లో ఏళ్లుగా నిలిచిపోయిన రోడ్లను నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరారు.